ప్రకాశం జిల్లా తేదీ:19.09.2025

ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్, రూరల్ సర్కిల్ ఆఫీస్ తోపాటు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను, సింగరాయకొండ, టంగుటూరు పోలీస్ స్టేషన్ లను మరియు సింగరాయకొండ సర్కిల్ ఆఫీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు., ఐపీఎస్ గారు.

✳పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించించడమైనది.

✳చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

✳పోలీస్ స్టేషన్ లోనే మహిళా సహాయక కేంద్రం, రిసెప్షన్, లాక్ అప్ రూమ్స్ పరిశీలించారు.

✳స్టేషన్ బయట నిలబడిన ఫిర్యాదుదారులతో స్వయంగా.. మాట్లాడి పోలీసుల పని తీరును అడిగి తెలుసుకున్నారు.

✳పాత కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రత్యేక టీం లను ఎర్పాటు చేసి కేసులను త్వరితగతిన ఛేధించాలని ఆదేశించారు.

✳ఒంగోలు మార్కెట్ ఏరియాలో డ్రోను మరియు సీసీ కెమెరాల నిఘా ఉంచాలన్నారు.

✳అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రాంతాలను గుర్తించి నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు.

✳బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అల్లర్లు చేసిన అలాంటి వారిని ఉపేక్షించవద్దన్నారు.

✳పోలీస్ స్టేషన్లోని నిర్వహించే పలు రికార్డులు పరిశీలన.....నమోదైన కేసులపై ఆరా తీశారు.

✳ట్రాఫిక్ నివారణ,రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

✳నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

✳పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధతో వచ్చే ఫిర్యాదారులకు భరోసా కలిగేలా విధులు ఉండాలి

✳ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి

పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రం ,స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యాదు దారులకు పరిష్కారం అందించాలన్నారు.

స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని, చెడునడత కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎక్కువ సమయం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు.

సింగరాయకొండ లో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని, గంజాయి మరియు మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మహిళలు/పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

సింగరాయకొండ పియస్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కను నాటి సిబ్బంది అందరూ పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచుకోవాలని సూచించారు.

అనంతరం శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాన్ని సందర్శించి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొన్నారు.

లా అండ్ ఆర్డర్ కు విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ లో సిబ్బంది తో మాట్లాడారు. విధి నిర్వహణ లో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు.

జిల్లా ఎస్పీ గారి వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఒంగోలు రూరల్ సిఐ ఎన్ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, టంగుటూరు ఎస్సై నాగేమలేశ్వరరావు మరియు సిబ్బంది ఉన్నారు.


STATION
WRITER


RECEPTION




CRIME CHART PART-II OF ONGOLE 1 TOWN PS
ONGOLE TOWN



